# శ్రీకాకుళం జిల్లా రాజపత్రము

## అ సా ధా ర ణ ము

అధికారమువలన ప్రచురించబడినది

**నెం. 57** శ్రీకాకుళం 2021వ సంవత్సరం ఆగస్ట్ నెల, 05వ తేదీ, గురువారం

**విషయ సూచిక**

శ్రీ కమీషనర్, పలాస-కాశీబుగ్గ పురపాలకసంఘము, పలాస వారి ప్రకటనలు [ 1 – 2 ]

@@@

## పలాస-కాశీబుగ్గ పురపాలకసంఘం

## ఆస్థిపన్ను సవరణ – మూలధన విలువపై ఆస్థిపన్నుమదింపు

## ప్రకటన

**(1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టంలోని 83వ సెక్షను ప్రకారం)**

ఇందుమూలముగా యావన్మంది పురప్రజలకు తెలియజేయునది ఏమనగా ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం, 1965 మరియు తేది:24.11.2020న జారీచేసిన జి.ఓ.ఎం.ఎస్.నెం.198 లోని "ఆస్థి పన్ను విధింపు నియమాలు - 2020" లనుసరించి ఆస్థుల క్రయవిక్రయాలకు రిజిస్ట్రేషన్ & స్టాంప్ డిపార్టుమెంటు వారు నిర్ణయించు భవనములు మరియు వాటి స్థలముల “మూలధన విలువల” ఆధారంగా ఆస్థి పన్ను విధించుటకు ప్రభుత్వం వారు నిర్దేశించియున్నారు. ఈ విధానం తేది:01.04.2021 నుండి అమలు చేయవలసియున్నది.

కావున ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం, 1965 లోని సెక్షను 81, 85 మరియు 87 ప్రకారం ఆస్థి పన్ను విధించుటకుగాను మరియు అట్టి ఆస్థి పన్ను రేటు నివాస భవనముల “మూలధన విలువ” మొత్తంపై 0.15% మరియు నివాసేతర భవనముల “మూలధన విలువ” మొత్తంపై 0.30%

విధించుటకు కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.1521, తేది: 01/01/2021 నందు ప్రతిపాదించియున్నారు. వివరములు ఈ క్రింది షెడ్యూల్ నందు చూపడమైనది.

**షెడ్యూలు**

| పన్ను విశిదము | ఇంటి పన్ను శాతము (సంవత్సరమునకు) | | ఖాళీ స్థలంపై పన్ను శాతం: **0.20%** (సంవత్సరమునకు) |
|---|---|---|---|
| | నివాస భవనములపై పన్ను శాతం: **0.15%** | నివాసేతర భవనములపై పన్ను శాతం: **0.30%** | |
| 1. సాధారణ పన్ను శాతం | 0.075 | 0.15 | 0.10 |
| 2. నీటి పన్ను శాతం | 0.020 | 0.04 | 0.04 |
| 3. డ్రైనేజ్ పన్ను శాతం | 0.020 | 0.04 | 0.03 |
| 4. లైటింగ్ పన్ను శాతం | 0.020 | 0.04 | 0.02 |
| 5. కన్జర్వేన్సీ పన్ను శాతం | 0.015 | 0.03 | 0.01 |
| **మొత్తం పన్ను శాతం** | **0.15** | **0.30** | **0.20** |

1. ఖాళీ స్థలంలో చెత్త, వ్యర్థ పదార్థాలు వుండి అనారోగ్య పరిస్థితుల నెలకొనియున్నట్లుయితే అదనముగా 0.10% పెనాల్టీ విధించుబడును.
2. ఇంటిపన్ను మరియు ఖాళీస్థలం పన్నుమొత్తంపై 8% లైబ్రరీ సెస్ విధించవలెను.

పై షెడ్యులు తేది:01.06.2021 నాడు శ్రీకాకుళం జిల్లా ఎడిషన్ తెలుగు దిన పత్రిక ఈనాడు మరియు సాక్షిలో డ్రాఫ్ట్(ముసాయిదా) నోటిఫికేషన్ జారీ చేయడం జరిగినది. సదరు నోటిఫికేషన్ ప్రకారం తేది:30.06.2021వ తేదీ వరకు పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలకు ఏమైన అభ్యంతరములు వున్నచో పురపాలక సంఘ కార్యాలయమునకు అందజేయవలసినదిగా కోరడమైనది.

సదరు ప్రకటన అనుసరించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల వారు దాఖలు చేసిన సలహాలు మరియు సూచనలను తేది: 31.07.2021 న పురపాలక సంఘ కౌన్సిలుతో ఏర్పాటు చేసిన సమావేశం నందు చర్చించి, వారు ఇచ్చిన సూచనలు, అభ్యంతరములు పరిగణలోనికి తీసుకొని తేది.01.06.2021న ప్రచురించిన ముసాయిదా ప్రకటనలోని ప్రతిపాదించిన మూలధన విలువ పై తుదిరేట్లు షెడ్యూలు తేది: 01.04.2021 నుండి కొత్త ఆస్థి పన్ను విధింపును అమలు చేయుటకు గాను కౌన్సిలు వారు తీర్మానం నెం. 170, తేది:31.07.2021న ఆమోదించియున్నారు. కావున సదరు విషయమును పట్టణ ప్రజలకు తెలియజేయడమైనది.

**ప్రదేశము:** పలాస-కాశీబుగ్గ **కమీషనర్,**

**తేది:** 05.08.2021. **పలాస-కాశీబుగ్గ పురపాలకసంఘం**

* * * * *